మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 29 | జులై | 2023 | పేజీలు : 6




## ఎఫ్ఎస్టిపిని పరిశీలించిన అధనపుకలెక్టర్



**సూర్యాపేట టౌన్ జూలై 28 మనం న్యూస్‌:** జిల్లాలోని ఇమాంపేట నందు నిర్మాణం చేసిన ఎఫ్ఎస్టిపి(ఫికరల్ సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్) ను అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ రామాంజుల రెడ్డి ప్లాంట్ వివరాలను తెలియజేశారు.

# కలతప్పుతున్న..

# కమలం..!

- పేట జిల్లాలోని నాలుగు సగ్మెంట్‌లలో అదే పరిస్థితి
- మసకబారుతున్న బీజేపీ కార్యక్రమాలు
- పార్టీ శ్రేణుల్లో రానురాను తగ్గుతున్న జోష్
- కసరత్తు చేస్తున్న కాషాయ దళాలు..

**సూర్యాపేట జూలై 28 మనం ప్రతినిధిః** వెంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్న చందంగా.... బిజెపి పరిస్థితి జిల్లాలో తయారైంది..... ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో ఒక్కసారిగా కమలంపార్టీలో సభ్ధత చోటు చేసుకుంది.... ముఖ్యంగా సూర్యాపేట జిల్లా విషయానికి వస్తే ఆ పార్టీ రానురాను కళతప్పుతుందని ఆపార్టీ నాయకులే బహిరంగంగాచెప్పకనేచెబుతున్నారు..... అధికార బిఆర్ఎస్ పార్టీకి లోపాయికారికంగా ఒప్పందం ఉందని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పక్షాల పార్టీలు విమర్శిస్తున్నారు...... దీంతో ఒక్కసారిగా ఆయా సెగ్మెంట్‌లలో బిజె పి కార్యక్రమాలు మసకబారుతున్నాయనటంలో సందేహంలేదు..... గతంతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఊపు తగ్గిందనే విషయాన్ని కాషాయనాయకులు గుసగుసలాడుకుంటున్నారు...... పేట సెగ్మెంట్‌లో అడపదడప కార్యక్రమాలే తప్ప మిగిలిన...... మూడు సెగ్మెంట్‌లలో తన చరిష్మాను ఏమాత్రం కనబరచలేకపోతుండటం లే దు....... దీనికి తెలంగాణలో మంచి ఊపుమీద ఉన్న కమలదళం ఒక్కసారిగా ఆ పార్టీకి రాష్ట్ర నాయకత్వం వహిస్తున్న బండి సంజయ్ మార్పుతో బిసి వర్గాలలో ఒక్కింత వైరాగ్యం ఏర్పడిందని చెప్పవచ్చు...... ఇకపోతే బిసి వర్గానికి చెందిన రాష్ట్ర పార్టీ అధ్యక్షున్ని ఊహించని విధంగా ఆ పార్టీ



అగ్రనేతలు మార్చిన విషయం తెలిసిందే..... ఈ పరిణామంతో జిల్లాలో కమలంలో కొనసాగుతున్న బిసి నాయకుల్లో కొంత అసంతప్తి నెలకొంది......

2లో...

## గాఢమైన రంగుల్లేకుండా బిర్యానీలు తయారు చేయాలిః డా. కళ్యాణ్ చక్రవర్తి



**సూర్యాపేట టౌన్ జూలై 28 మనం న్యూస్‌:** బిర్యానీ, ఇతర వంటకాలలో గాఢమైన రంగులు లేకుండా హోటళ్లలో తయారుచేయాలని, నాణ్యత ప్రమణాలను పాటించి వినియోగ దారుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని ఆహార భద్రత, ప్రత్యేక తనిఖీ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు దుకాణాలు, హోటళ్లు, సూపర్‌మార్కెట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అపరిశుభ్రత వాతవరణంలో, ఈగలు వాలకుండా ఆహారాన్ని భద్రపరుచుకోవాలని, హోటళ్ల పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షకాలం కావడంతో విష జ్వరాలు త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అందుకు కారణమైన దోమలు, ఈగలను వృద్ధి చెందకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆహర భద్రతాధికారి కృష్ణమూర్తి, లతీఫ్ పాల్గోన్నారు.

## రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటి చేస్తాః మందుల



**జాజిరెడ్డిగూడెం, జూలై28(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేస్తానని త రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ మందుల సామేలు అన్నారు. శుక్రవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోని రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని తిమ్మాపురం- సంగెం రహదారి వర్షాలకు వాగులు ప్రవహించి రాకపోకలు నిలిచిపోయాయని వెంటనే వంతెన నిర్మించాలని కోరారు. రైతులకు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దిర్శనపు కృష్ణమూర్తి, రమేష్‌రెడ్డి, యాకస్వామి, యాదగిరి, చిరంజీవి, శ్రీను, సత్తయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి

**చింతపల్లి జూలై 28(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల ఉప సర్పంచి కట్కూరి నారాయణగౌడ్ ధర్మపత్నీ రజిత కుమార్తె సహస్ర జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పట్టు వస్త్రలంకారణకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ....సమాజంలోని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గొడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరి శ్రీదేవి శ్రీనివాస్, దేవస్థాన కమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్‌చారి, డైరెక్టర్ బాదేపల్లి శ్రీదేవి నిరంజన్ గౌడ్, యువజన జిల్లా నాయకులు గడ్డం శేఖర్ గౌడ్,



లాలుగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జి కృష్ణ, శ్రవణ్, జిట్ట జగన్, మల్లోజు గోపీ, గ్యార యాదయ్య, కుమార్‌గౌడ్ యాదయ్య, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**తిరుమలగిరి జూలై 28 మనం న్యూస్ః** మండల పరిధిలోని తొండ గ్రామంలో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది శుక్రవారం గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. వర్షపు నీటిని కుండలు ప్లాస్టిక్ డబ్బాలో నిలువ ఉంచకుండా పారబోయించాలని, నిలువ ఉంచడం వల్ల దోమలు తయారై విష జ్వరాలు, వాంతులు ప్రభలే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ మాధవి, ఆశావర్కర్లు, పాల్గోన్నారు.

## ఫీజు చెల్లించడం పట్ల హర్షంః ఎంపిపి



**తుంగతుర్తి జూలై 28 మనం న్యూస్ః** ఇతర రాష్ట్రాలలోని విద్యా సంస్థలలో చదివే బిసి విద్యార్థులకు రాష్ట ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఫీజు చెల్లిస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించడం పట్ల స్థానిక ఎంపిపి గుండగాని కవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటనలో స్పందిస్తు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటన పట్ల తెలంగాణలో వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. దేశంలో ఐఐటిలు, సెంట్రల్ యూనివర్సిటీలతో పాటు ఇతర రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకంగా విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన ప్రతిభవంతులైన విద్యార్థులకు మేలు జరుగుతుందని, దీనికి బిసి వర్గాల పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కోన్నారు.

# గుంతలమయంగా బీటీ రహదారులు

**.....పట్టించుకోని అధికారులు ......ఇబ్బందులు పడుతున్న వాహనచోధకులు**



**చింతపల్లి జూలై 28(మనం న్యూస్):** కురుస్తున్న భారీ వర్షాలకు చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బీటీరహదారులు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారాయి. దీంతో వాహనచోధకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రం నుంచి వర్కాల మీదుగా రాయినిగూడెం గ్రామం వరకు బీటీ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది గుత్తేదారు రహదారి సమీపంలో కాల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టి నాణ్యమైన మట్టిపోయకుండా చేతులు దుల్పుకున్నారు. చౌడు మట్టి పోసీ పనులు పూర్తి చేశారు. దీంతో రహదారి పూర్తిగా గుంతలమయంగా తయ్యారైంది. వందలాది మంది వాహనచోధకులు నిత్యం ప్రయాణీస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో పాటు సాగర్-హైవే నుంచి చాకిలిశేరుపల్లి గ్రామశివారుల్లో కంపనీ ఏర్పాటు చేశారు. వందలాది లారీలు ఓవర్ లోడ్‌తో రహదారి గుండా వెళ్తుండటం వల్ల గుంతలమయంగా మారింది.ఇకనైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులుచేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎంతో మందికి జీవనోపాధిని కల్పించిన సైదులు



**సూర్యాపేట టౌన్ జూలై 28 మనం న్యూస్ః** ఎంతో మందికి ఫోటో గ్రాఫర్లుగా మార్చి వారికి జీవనోపాధిని కల్పించిన వ్యక్తి సీనియర్ ఫోటో గ్రాఫర్ సైదులని రాష్ట్ర ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం సైదులు మృతి చెందటంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తె లిపారు. ఈ సందర్భంగా సైదులు గత కొన్ని ఏండ్లుగా పట్టణంలోని వాణి ఫోటో స్టూడియోను నడిపించుకుంటు ఎంతో మందికి ఈ వృత్తిలో జీవనోపాధిని కల్పించారని, అంతేకాకుండా అసోసియేషన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని పేర్కోన్నారు. అందరితో కలగలుపుగా ఉంటు స్నేహపూర్వకమైన వ్యక్తి ఆకాలంగా మృతి చెందడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు కుకూట్ల లాలయ్య, సీనియర్ ఫోటో గ్రాఫర్‌లు వెంకట్‌రెడ్డి, దుర్గా, విక్రమ్, శశిరెడ్డి, గిరి, శేఖర్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# కళ తప్పుతున్న.... కమలం....!

(మొదటి పేజీ తరువాయి)

. జిల్లాలోని ఆయా సెగ్మెంట్‌లలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఒక్క అడుగు ముందుకు.... నాలుగు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది......... తెలంగాణలో అడపదడప పర్యటిస్తున్న బిజెపి జాతీయ నాయకత్వం హైదారాబాద్‌కే పరిమితం అయిందనే విమర్శలు గుప్పుమంటున్నాయి..... దీంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలలో నైరాష్యానికి గురవుతున్నారు...... కనీసం జిల్లాలో భారీ బహిరంగ సభతోనైన నాయకులు, కార్యకర్తలలో సమరోత్సహాన్ని నింపేందుకు రాష్ట నాయకత్వం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...... ఇటివల రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆయా జిల్లాలో నిరుపేదల రెండు పడకల గదుల కేటాయింపుకై అధికార బిఆర్ఎస్ పార్టీ విఫలమైందని, ఈ నేపథ్యంలో జిల్లాలోని బిజెపి నాయకులు కలెక్టరేట్ కార్యలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన... పార్టీకి ఆశించిన స్పందన రాలేదనే ఆ పార్టీ వర్గాలే చెవులు కొరుక్కుంటున్నారు..... అయితే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ జిల్లాలో ఆ పార్టీ అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో గట్టి పోటి ఇస్తుందా లేదా అనే సందేహాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి...... దీనికి తోడు కొన్ని సెగ్మెంట్లలో ఆ పార్టీ అధినాయకుల ఒంటెద్దు పోకడతో సామాన్య నాయకులు కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారు..... దీని కారణంగానే ఇటివల కొంత మంది కాషాయపార్టీకి చెందిన నాయకులు అధికార బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే...... పట్టణంలో ప్రజల సమస్యలపై పోరాటం చేసే వ్యక్తులను గుర్తించి ఇవ్వాల్సిన పట్టణాధ్యక్ష పదవి సైతం పార్టీపై అవగాహన లేని వ్యక్తులకు అప్పజెప్పారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..... దీంతో పట్టణాలలో పార్టీ బలోపేత ం కాకుండా పోతుందనే ఆందోళనను కొందరు కలమం పార్టీ నాయకులు, కార్యకర్తలు వెల్లబుచ్చుతున్నారు..... ఏది ఏమైనా పేట జిల్లాలో బలంగా ఉన్న అధికార బిఆర్ఎస్, హస్తం పార్టీలను రాబోయేరోజుల్లో ఎదుర్కోనాలంటే కాషాయదళం ఇప్పటినుండే తీవ్ర కసరత్తును చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

# గ్రామాల్లో పాడకేసిన పారిశుధ్యం

**...పంచాయతీ సిబ్బంది సమ్మెతో తొలగని చెత్తా చెదారం**



**చింతపల్లి జూలై 28(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్మికుల సిబ్బందినిరవధిక సమ్మె చేస్తుండటం వల్ల పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయ్యారైంది. నేటి 23 రోజుకు సమ్మె నిర్వహించడంద్వారా సాగర్-హైదరాబాద్ డివైడర్ మధ్యలో వ్యాపారస్థులు చెత్తా చెదారం....పడేస్తున్నారు. సిబ్బంది సమ్మె లేనిసమయాల్లో గ్రామ సర్పంచుల ఆదేశాల మేరకు ట్రాక్టర్ ద్వారా చెత్తా సేకరణ చేస్తుండేవారు. ప్రస్తుతం సమ్మెలో ఉండటం గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుంది. సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసుకోని చర్చలు నిర్వహించి సమ్మెపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని ప్రజలకు కోరుతున్నారు.

## శ్రీవారి సన్నీధీలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కుటుంబ సభ్యులు

**.....ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**



**చింతపల్లి జూలై 28(మనం న్యూస్):** తిరుమల శ్రీవారి సన్నిధీలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ధర్మపత్నీ శ్యామల కుమారుడు హేమవంత్ కుమార్ సోదరి అందరూ కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీనివాసుడ్నీ దర్శించుకొని నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుణ్ణీ కోరుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**హుజూర్‌నగర్,జూలై28,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శుక్రవారంకు 23వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్, గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి



**హుజూర్‌నగర్ ,జూలై28, మనంన్యూస్:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అసంక్రమిత వ్యాధుల రోగుల పేదల రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని రకాల మందులు ఉచితంగా సకాలంలో అందించాలని ఆర్టిఐ సామాజిక కార్యకర్త ఎస్‌కే. మన్సూర్‌అలీ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఐల వెంకన్నలు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 4నెలలు నుండి అసంక్రమిత వ్యాధి గ్రస్తులు నిత్యం ఉపయోగించే అన్ని రకాల మందులు ఫార్మసీలో అందుబాటులో ఉండటం లేదని, డాక్టర్లు మందులు రాసి ఇచ్చినప్పటికి బీపీ, షుగర్‌లకు వాడే కాంబినేషన్ మందులు అందుబాటులో ఉండకపోవడంతో అసంక్రమిత వ్యాధిగ్రస్తులు అట్టి మందులను బయట డబ్బులు చెల్లించి కొనుగోలు చేసి ఉయోగించాల్సి వస్తుందని తెలిపారు. అన్ని రాకల అసంక్రమిత వ్యాధులకు, సీజనల్ వ్యాధులకు సబంధించిన అన్ని రకాలమందులు ఫార్మసిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

## అర్వపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**జాజిరెడ్డిగూడెం, జూలై28(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని పీహెచ్‌సీని శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బందిప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. అలాగే ఆసుపత్రులలో తేలు, పాము కాటు మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ హర్షద్, సీహెచ్‌వో ఎల్. చరణ్‌నాయక్, పల్లెదావాఖాన డాక్టర్ నగేష్, వైద్యసిబ్బంది కుంభం వీరయ్య, సైదమ్మ, శకుంతల ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు అరికట్టాలి



**గరిడేపల్లి,జూలై28,మనంన్యూస్:** మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చీలపై దాడులకు నిరసనగా గరిడేపల్లి మండల కేంద్రంలో గరిడేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతియువ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ... మణిపూర్‌లో అధికార పార్టీ మత ఘర్షణలకు ప్రేరేపిస్తుందన్న వదంతులను తిప్పి కొట్టేలా కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార లెక్కల ప్రకారం 400మందికి పైగా మరణించారనే సమాచారం దేశవ్యాప్తంగా ప్రజలు మాట్లాడుతున్నారని కేంద్రప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మానవహక్కుల కమిషన్ ఎక్కడ బయటికి ప్రపంచానికి మారణకాండను దాచిపెట్టి ఎందుకు దాడిని ఖండించలేని పరిస్థితిలో ఉన్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. క్రైస్తవులపై, చర్చీలపై దాడులను అరికట్టాలని, మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలన్నారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడి క్రైస్తవులకు మత స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దేవసహాయం, ఉదయ్‌బాబు, రవికాంత్, జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిప్ యూత్ కన్వీనర్ పాస్టర్ జెజె సామ్యూల్ సన్, మండల పాస్టర్లు మంద బెంజమిన్, మత్తయి, ఫిలిప్, జాకబ్, దయాకర్, ఆమోస్, సుధాకర్‌రావు, పీటర్, ధర్మయ్య, ప్రభు, కిరణ్, సుధాకర్, యశ్రోన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక







**హుజూర్‌నగర్,జూలై28,మనంన్యూస్:** పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ధూళిపాల శ్రీనివాస్‌రావు, గౌరవ సలహదారులుగా కామళ్ళ క్రాంతికుమార్, దుగ్గి ఉషశ్రీ, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు దుగ్గి విజయ్, పెందుర్తి భాస్కర్,రాపోలు ప్రవీన్‌కుమార్, కోశాధికారిగా కడియాల కిరణ్‌కుమార్, సహయ కార్యదర్శులుగా జట్టి తేజస్, బండి నాగేశ్వర్‌రావు, మల్లెంపల్లి శివభిక్షం,కడియాల రమేష్, షేక్. నాగుల్‌మీరాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వట్టికుటి మహేష్ మాట్లాడుతూ.... జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో అర్హులైన జర్నలిస్టులందరికి గృహలక్ష్మి పథకం క్రింద ఇండ్ల నిర్మాణానికి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజే-143 యూనియన్ రాష్ట్ర చిన్న,మధ్యతరహ ప్రతికల సంఘం కార్యవర్గసభ్యులు కామళ్ళ క్రాంతికుమార్, నియోజకవర్గ 143యూనియన్ అధ్యక్షులు త్రిపురం రమేష్‌రెడ్డి, నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు బెక్కం శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా చెస్ సెలక్షన్ 2023 అఫీషియల్ సెలక్షన్ ఫర్ స్టేట్ అండర్ 11, 19 బాలబాలికలకు నిర్వహణ



**సూర్యాపేట టౌన్, జూలై 28 మనం న్యూస్:** ఉమ్మడి జిల్లా చెస్ పోటిలకు సంబంధించి పేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కిరణావుర్చంట్ తాళ్లగడ్డలో ఆదివారం ఉమ్మడి జిల్లా చెస్ సెలక్షన్ 2023 అఫీషియల్ సెలక్షన్ ఫర్ స్టేట్ అండర్ 11, 19 బాలబాలికలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెస్ ఆటపై ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30 తేది ఉదయం 10 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు చరవాణి 8555008996, 9394753343 సంఖ్యలను సంప్రదించాలని పేర్కొన్నారు.

## పత్తి, వరి పంటను పరిశీలించిన ఏవో

**తిరుమలగిరి, జూలై28(మనం న్యూస్):** మండలంలోని తొండ గ్రామంలో రైతుల పత్తి, వరి పంటలను మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. పత్తి మొక్కల సాళ్ల మధ్య నీరు నిలవకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని అధిక వర్షాల వలన పత్తి మొక్కలు పసుపు రంగులోనికి మారే అవకాశం ఉందని దీని అధిగమించడానికి మొక్క వయసు బట్టి 10గ్రామాలు పోటాషియం నైట్రేట్ లేదా 19.19.19లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25కిలో యూరియా 10కిలో పోటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని సూచించారు. వరి నాటు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే ఆపొలాలను దుమ్ము చేసి మళ్లీ స్వప్పకాలిక రకాలను ఎంచుకొని నేరుగా విత్తుకోవాలని చల్లటి వాతావనంలో అగ్గి తెగులు సోకే అవకాశం ఉందని దీని నివారణకు ట్రైసైక్లోజోల్, మానుకోజెబ్ 2.5గ్రామలు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఆగస్టు మూడవ తేదిలోపు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె. వెంకట్‌రెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, రైతులు గోలుసులు మల్లయ్య, బుడిగె సోమనారాయణ, గుగులోతు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలి



**నడిగూడెం, జూలై28(మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా గత 23రోజుల నుంచి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం చవితి తల్లి ప్రేమ చూపిస్తుందని డాక్టర్ అంజియాదవ్ అన్నారు. శుక్రవారం పదవరోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నడిగూడెం బృందావనపురం, గోపాలపురం గ్రామాలలో పర్యటించి డాక్టర్ అంజియాదవ్ మండలకేంద్రంలో 23రోజు నుండి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల శిబిరాన్ని సందర్శించి సంఘీబావం తెలియజేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామాలలో పేరకపోయిన చెత్తను తొలగించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు చమట నాగరాజు, వెంకన్న, కమలాకర్, అనిల్, శ్రీకాంత్, నాగరాజు, వెంకటమ్మ, సుక్కుబాయి, ఉపేంద్ర, గురవమ్మ, రాజశేఖర్‌నాయుడు, మలాకర్, వెంకటేష్, బాలు, నవీన్,వెంకన్న, బాలు, గోపి, రాజా, సాయి, సంతోష్, గోపి, సునిత, రమణి, నవీన్, అభినవ్, పవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఉరితాళ్లతో గ్రామ పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

**బీబీనగర్:శుక్రవారం28, (మనం న్యూస్) :** గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మెడలకు ఉరితాడు వేసుకుని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పై సానుకూల ఆలోచనతో కార్మికుల డిమాండ్స్ అమలు పరచాలని అన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ పంచాయితీ కార్యదర్శిగా నియమించాలని, గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఏండ్ల తరబడి వెట్టి చాకిరి చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన తగదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడంతో సరైన జీతం రాక కనీసం ఆరోగ్య భద్రత లేక వైద్యం చేయించుకోలేక అనేక మంది కార్మికులు మరణిస్తున్నారు తెలిపారు. మల్టిపర్పస్ విధానంతో చేయలేని పనులు చేయిస్తుండటంతో పనులు చేయలేక పనిభారంతో ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులకు లక్షల స్థాయిలో జీతాలు తీసుకుంటున్నప్పుడు పారిశుద్యం పనులు చేసే కార్మికులకు జీతాలు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సుప్రిం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ. 19,500 వేతనాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి మరణించిన కుటుంబానికి 10 లక్షల ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ అలవెన్సులు కల్పించడంతో పాటు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపి రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జీపి జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, పాశం బాలయ్య, సిల్వరు రమేష్, బానోతు పాచ్యా, ముడవత్ గోపి, మంచాల మల్లేష్, బొల్లేపల్లి బాలస్వామి, ఎం. అండాలు, ఎలిమినేటి యమలత, పి.సుధ, భగ్యమ్మ, పొట్ట మైసమ్మ, పొట్ట లచ్చి, నరసమ్మ, పల్లర్ల పల్లవి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు



**మునుగోడు జులై 28 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఊకోండి సింగారం గ్రామాల కు చెందిన బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నుండీ కాంగ్రెస్ పార్టీ లోకి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ చల్లమల్ల కృష్ణారెడ్డి గారి ఆద్వర్యంలో జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురిగి నర్సింహ గౌడ్ మానుపాటి సత్యనారాయణ వేముల నరసింహ గౌడ్ చెదురువెల్లి నాగరాజు గౌడ్ పాలకూరి మధు బొడ్డుపల్లి సాయి బోయపల్లి రజనీకాంత్ జలా హరికృష్ణ చెదురువెల్లి మహేష్ గౌడ్ బొమ్మగోని అనిల్ గౌడ్ పగిళ్ల శ్రీనివాస్ కందుల సూర్య ప్రకాష్ గౌడ్ జాల చందు యాదవ్ జింకల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి .. బి ఎల్ ఆర్



**వేములపల్లి**

**జులై 28( మనం న్యూస్):**

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వము కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించటం తగదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 23వ రోజు చేరుకోగా బి ఎల్ ఆర్ తన సంఘీభావాన్ని ప్రకటించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెతో పారిశుధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కార్మికులు తమ జీతభత్యాలు పెంచడంతోపాటు అర్హులైన బిల్ కలెక్టర్ కారో బార్లను సహాయ కార్యదర్శిలుగా విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమ్మె చేస్తున్న కార్మికులకు మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. సమ్మె కొనసాగేంతవరకు ప్రతిరోజు వారికి భోజనాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఆయన వెంట మండల వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పుట్టల కృపయా, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రేగటి రవీందర్ రెడ్డి, కామేపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, వార్డు మెంబర్ హన్ను, నాయకులు దైదగిరి, మాతంగి చంటి, ఎస్కే మహమ్మద్, సోహెల్,ముజామిల్, ఎండి నవీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్ల తరబడి రాజకీయ నాయకుల మాటలకే పరిమితమైన కోదాడ పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి నిర్మాణం

**– రాకపోకలలో ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**కోదాడ, జులై 28మనం న్యూస్:**

ఏండ్ల తరబడి రాజకీయ నాయకుల మాటలకే పరిమితమైన కోదాడ పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి నిర్మాణం.ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న ప్రజా ప్రతినిధులు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ బ్రిడ్జి పై నుండి వర్షపు నీరు పెద్ద మొత్తంలో ప్రవహిస్తుంది కోదాడ నుండి అనంతగిరి మండలం వైపు వెళ్లే ప్రజలు వాహనదారులు ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకొని భయభ్రాంతులకు గురవుతూ రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఉంది అని అన్నారు.ప్రతి సంవత్సరం మున్సిపల్ అధికారులు తాత్కాలికంగా అలుగు వద్ద ఉన్న గుర్రపు డెక్కన్ తొలగించి చేతులు దులిపేసుకుంటు న్నారని అన్నారు. పెద్ద చెరువుకి మరమ్మతుల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకునే నాయకులు అలుగు విషయంలో ఎందు



కు అలసత్వం వహిస్తున్నారో అర్థం కావట్లేదని అన్నారు. కనీసం ఇరుపక్కల రెయిలింగ్ నిర్మించడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని అన్నారు. గతంలో కొన్ని ప్రచార మాధ్యమాలలో ప్రచరిత ్మైనప్పటికీ స్పం దించని అధికారులు.ఇది ఇలానే కొనసాగితే ప్రజల ప్రాణాలకు ముప్పుం దని సర్వసాధారణంగా స్కూల్ బస్సులు కోదాడ నుండి చుట్టుపక్కల గ్రామాలకి వెళ్తూ ఉంటాయి అనుకోని ప్రమాదం జరిగితే భారీ ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు స్పందించి పర్మినెంట్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.

# మట్టిలో మాణిక్యాలను వెతుకుతున్న అధ్యాపకులు

**బాలచందర్ ను అభినందించిన ఎమ్మెల్యే భగత్**

**నాగార్జునసాగర్**

**జులై 28 మనం న్యూస్ ) :**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్ కు చెందిన విద్యార్థి మేరావత్ బాలచందర్ ఐఐటి ఖరగ్ పూర్ లో సీట్ పొందడం అభినందనీయమని నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా క్యాంపు కార్యాలయంలో ఐఐటి ఖరగ్ పూర్ లో సీటు పొందిన మేరావత్ బాలచందర్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూ ల గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులు ప్రఖ్యాత విద్యాసంస్థ ఐఐటి వంటి సంస్థల్లో ఉన్నత చదువు చదివేందుకు సీట్లు పొందడం అభినందనీయమని అన్నారు. నాగార్జునసాగర్ వంటి మారుమూల గ్రామీణ ప్రాంత కళాశాలలో మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్న ప్రధానాచార్యులు, అధ్యాపకులను ,సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రభుత్వ విద్యా సంస్థల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించిందని తద్వారా మరింత నాణ్యమైన విద్య అందే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో విద్యార్థులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ధారా పాండయ్య, అధ్యాపకులు చింతపల్లి వెంకటయ్య, ప్రసన్నలక్ష్మి, ఉపేంద్ర చారి, యాదగిరి, సోమయ్య, మజీద్ అలీ, కవిత తదితరులు ఉన్నారు. ఐఐటీ ఖరగ్ పూర్ లో సీటు పొందిన మేరావత్ బాలచందర్ కు ఎన్.సి.ఎమ్ ఫౌండేషన్ వారు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.



# తెగిపోయిన రహదారులు కూలిపోయిన ఇండ్లు





**గుండాల, జులై 28మనం న్యూస్:** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిచిన భారీ వర్షాలకు గుండాల మండలంలోని గ్రామాలు జలదిగ్బంధంలో చేరగా రహదారులు తెగిపోయి ఇండ్లు కూలిపోయాయి గురువారం రోజున వరదలు తగ్గుముఖం పట్టడంతో మండలంలోని గంగాపురం నూనె గూడెం వస్తా కొండూరు గ్రామాల రహదారులు వరద ఉధృతకు తెగిపోవడంతో ప్రజలు వాహనదారులు పోలేని పరిస్థితి నెలకొన్నది వర్షాలకు కొన్ని గ్రామాలలో ఇండ్లు పాక్షికంగా దెబ్బతినగా అంబాల గ్రామంలో ఇల్లు పూర్తిగా నేలమట్టమైనది

# రెండో విడత గొర్రెల పంపిణీ



**మునుగోడు జులై 28 (మనం న్యూస్) :**

మండల పరిధిలోని కోతులారం రత్తిపల్లి గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వం అందించిన రెండు విడత గొర్రెలను ఎంపీపీ కర్ణాటి స్వామీ లబ్ధిదారులకు అందజేశారు ఆయన మాట్లాడుతు గొల్ల కురుమల అభ్యున్నతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని అన్నారు కేసీఆర్ కూ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కీ గొల్లకురుమలు రుణపడి ఉంటారు రానున్న రోజుల్లో %దీ=యా% పార్టీ గెలుపు లో ముఖ్య భూమిక గొల్ల కురుమల పోషిస్తున్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి వెంకన్న శైలజ అబ్ధిదారులు పాల్గొన్నారు.

# కోదాడలో నీలి జెండా ఎగరేస్తాం..

## – ఐలమ్మ వారసునిగా పిల్లుట్ల శ్రీనివాస్ మా బీఎస్పీ అభ్యర్థి.

**కోదాడ, జూల్కై 28,(మనం న్యూస్):** గతంలో వెలమదొరలు,రెడ్డి దొరలు కోదాడలో రాజ్యమేలారు...బీసీ లకు 70 సీట్లు కేటాయించిన ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ.... రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోదాడ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు..... కోదాడ లో బిఎస్పీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం లో బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్.... కోదాడ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో నీలి జెండా ఎగరేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఖమ్మం రోడ్లో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాడుతున్నా ఏకైక పార్టీ బిఎస్పీ అన్నారు. 70 సీట్లు బీసీలకు కేటాయించిన ఏకైక పార్టీ బీఎస్పీ ఒకటే అన్నారు. దమ్ముంటే బీసీలకు ఇచ్చే సీట్లను ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు. బహుజనుల ఓట్ల తో కోదాడ నియోజకవర్గంలో గతంలో వెలమదొరలు తర్వాత రెడ్డి దొర లు అధికారాన్ని ఏలారన్నారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికలకు కోదాడ నియోజకవర్గానికి తమ పార్టీ అభ్యర్థి గా రజాకర్లపై విరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ వారసునిగా పిల్లుట్ల శ్రీనివాస్ ను ఎంపిక చేసామన్నారు. కోదాడ రాజకీయాలు గందరగ ోళంగా ఉన్నాయని బహుజన ులు అంతా ఏకమై పిల్లుట్ల శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పాదయాత్ర చేసినట్లు చేస్తామన్నారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. మూడు నెలలు ముందుగానే ప్రత్యేక కార్యాచరణను చేపడతామన్నారు. కోదాడలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పార్టీ కార్యక్రమాలన్నీ పార్టీ కార్యాలయ కేంద్రంగానే నిర్వహించబడతాయన్నారు. కోదాడలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం కోసం ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి పిల్లుట్ల శ్రీనివాస్,బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కోదాడ స్పెషల్ ఇంఛార్జి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా ఇంఛార్జి రాపోలు నవీన్,జిల్లా అధ్యక్షుడు బుడిగం మల్లేష్ యాదవ్,ఉపాధ్యక్షుడు పిడమర్తి దశరథ,జిల్లా కార్యదర్శి సాలె రామారావు,జిల్లా కమిటీ సభ్యులు మాతంగి ఏసుబాబు, నియోజకవర్గ అధ్యక్షుడు కుంభంపాటి శ్రావణ్ కుమార్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చింతల రమేష్,ప్రధాన కార్యదర్శి యరసానీ కృష్ణ యాదవ్, నియోజక సోషల్ మీడియా మహిళ కన్వీనర్ షేక్ షర్మిల,కార్యదర్శి కాంపాటి వీరాస్వామి, చిన్నం ఇర్మియ,కోదాడ మండల అధ్యక్షుడు మెరే ఎల్లయ్య,మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,కార్యదర్శులు నాయకులు , కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నీలగిరి ప్రాపర్టీస్ కార్యాలయం ప్రారంభం



**నల్గొండ– జులై 28 (మనం న్యూస్ ) :** శరవేగంగా అభివృద్ధి చెందుతూ, త్వరలోనే అతిపెద్ద హబ్ గా మారబోతున్న మన నల్గొండ జిల్లాలో బీద , మధ్యతరగతి ప్రజలు స్థిరాస్తులపై పెట్టుబడులు పెట్టడం ఇదే సరైన సమయమని , ఈరోజు తన నూతన కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా "నీలగిరి ప్రాపర్టీస్" అధినేత ఎస్వీ రమణ మీడియాతో అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారవేత్తలతో పాటు,సీనియర్ జర్నలిస్టులు మర్రి మహేందర్ రెడ్డి, కంది వేణుగోపాల్, ముచ్చట విజయ్ కుమార్, శ్రీనివా,స్ఆకాష్ , అల్లి మల్లికార్జున్ మాల మహానాడు జాతీయ నాయకుడు గోలి సైదులు,తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపిన నలగాటి ప్రసన్న రాజ్



**నకిరేకల్, జూల్కై 29,(మనం న్యూస్):** ఈ రోజు నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ మరియు కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపసాటీ శ్రీనివాస్ యాదవ్, మాజీ డీసీసీ కార్యదర్శి యనాల శ్రీనివాస్ రెడ్డి యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు బొంబాయి శ్రీను, వంటేపాక కిరణ్ , యాతకుల శ్రీను,అయిటిపాముల గ్రామ పార్టీ అధ్యక్షుడు బొజ్జ వైకుంఠ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కొత్తపల్లి సైదులు,పులిజాల నరేష్, మరియు నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వంటేపాక యాదగిరి,నంద్యాల నర్సింహారెడ్డి,ఇరుగు రవి,సైకం నాగబాబు,గద్దపాటి నగేష్ మరియు నల్లగొండ రాములు, నల్లగొండ నరసింహ మరియు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



**హాలియా,** తిరుమలగిరి సాగర్ మండలం, నాయకుని తండా గ్రామానికి చెందిన మేరావత్ బాల చందర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించాడు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఐఐటి ప్రవేశ పరీక్షలో భానుచందర్ ఐఐటి ఖరగ్పూర్ లో ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించాడులి. ఐఐటి విద్యార్థి భానుచందర్ సాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శుక్రవారం హాలియా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భానుచందర్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది అనడానికి భానుచందర్ ఐఐటీ ఖరగ్పూర్ లో సీటు సాధించడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. భానుచందర్ విద్యకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలేజీ బృందం ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, ప్రసన్న, గిరి, సోమయ్య, ముజాహిద్, నాయకులు నల్లగొండ ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, హాతీ రాం, రతన్ పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ చే బీసీ సింహ గర్జన కరపత్రం ఆవిష్కరణ



**హాలియా, జూలై 28( మనం న్యూస్ ):** ఆగస్టు 6న చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ నల్గొండ పట్టణంలో నిర్వహించ తలపెట్టిన బీసీ సింహ గర్జన సభకు సంబంధించిన కరపత్రం ను ఈరోజు సాగర్ శాసనసభ్యులు శ్రీ నోముల భగత్ యాదవ్ గారు ఆవిష్కరించారు . ఈ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గౌరవ పెద్దలు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న మరియు తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ గారు వారితోపాటు ప్రజాప్రతినిధులు నల్లగొండ జిల్లా బీసీ ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు కావున బిసి మేధావులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జువాది వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మీనారాయణ, ముదిరాజ్ మత్సకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబో యిన వెంకటరమణ ముదిరాజ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరి నారాయణ యాదవ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మున్నాసు ప్రసన్న , బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కర్నాటి యాదగిరి, వడ్డెబోయిన సైదులు, వల కీర్తి శ్రీనివాస్ ,సొల్లేటి రవీంద్ర చారి, నియోజకవర్గ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పిల్లి రాజు, ఉద్యోగుల సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పరుశురాం గౌడ్, సైదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**చండూర్, జులై 8 (మనం న్యూస్) :** మణిపూర్ లోని కాంగ్ ఫోక్సి జిల్లాలలో కుకి తెగకు చెందిన ఇద్దరూ ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం అన్నారు. శుక్రవారంచండూరు మండల కేంద్రంలోఏర్పాటుచేసిన సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ,మణిపూర్ లోని మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు వెలుగులోకి వచ్చాయని ఈ ఘటనలో మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి, ఆ మహిళా కుటుంబ సభ్యులను హత్య చేసినట్లుగాకూడా వార్తలు వస్తున్నాయని ఆయనపేర్కొన్నారు. ఆదివాసి మహిళా గా ఉన్న రాష్ట్రపతిమాత్రం ఏమాత్రం స్పందించలేదనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్ ఫోక్సిలో మహిళలపై ఆమానుషకాండ కు కారకులైన నేరస్తులందరినీతక్షణమే అరెస్టు చేసికఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి,మొగుదాల వెంకటేశం,సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శ, జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ,కొత్తపల్లి నరసింహ పాల్గొన్నారు.

## వినియోగదారులకి నాణ్యమైన సేవలు అందించాలి

### –ఎమ్మెల్యే భాస్కర్ రావు

**అడవిదేవులపల్లి /దామర చర్ల, జులై 28, (మనం న్యూస్ ) :** వినియోగదారులకి నాణ్యమైన సేవలు అందించాలని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం దామరచర్ల గ్రామం నందు మహిళా సమాఖ్య ఆధ్వర్యములో "తెలంగాణఫర్టిలైజర్ షాపును ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించినారు. ఈ కార్యక్రమములో డీసీఎంస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ్ రెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం సంపత్, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎండీ యూసుఫ్, పెద్ద కోటి రెడ్డి, హనిమి రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కాళిందిని, ఎంపీడీఓ జానయ్య, నేనావత్ బాలు నాయక్, ఫయాజ్, శంకర్, ఉప సర్పంచ్, షాపు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...



# మొహరం పండుగ అంటే ఏమిటి, ఎలా వచ్చింది

## - మతాలకు సంబంధం లేకుండానే చేసుకునే పండుగనే పీర్ల పండుగ

**మాడుగులపల్లి జూలై 28 (మనం న్యూస్) :** ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ) ఒకటి. ఈ పవిత్రమైన పండుగను తెలుగు రాష్ట్రాల్లో పది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలను వివరిస్తారు. మొహర్రం మాసంలో పదో రోజున పీర్ల దేవుళ్లను ఊరేగిస్తారు. అంతకుముందు రాత్రి అగ్ని గుండంలో దూకడం, అగ్గిలో నడవటం వంటివి చేస్తారు. హజరత్ ఇమాం హుసేన్ ను స్మరించుకుంటూ పంజా(పీర్ల దేవుళ్ల ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో సంవత్సరంలో జూలై మాసంలో 29వ తేదీన శనివారం రోజున మొహరం వేడుకలను జరుపుకోనున్నారు. కొన్ని ప్రాంతాల్లో కొందరు ముస్లింలు తమ రక్తంతో శోక తప్త హృదయాలతో తమ వీరులను స్మరించుకుంటారు. మహ్మద్ ప్రవక్త అధర్మాన్ని, అన్యాయాన్ని వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇస్లామిక్ న్యూ ఇయర్ గురించి కొన్ని ఇంట్రస్టింగ్ విషయాలను తెలుసుకుందాం... లిమొహరం పండుగ అంటేలి ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకి ప్రతిగగా ఆకృతి కలిగిన రూపాలని తయారు చేసి వాటిని అలంకరించి ఊరేగించి పూజించే వాటిని పీర్లు మొహరం అని పిలుస్తారు. మొహరం పండుగ అంటే గ్రామీణ ప్రాంతాలలో చాలామందికి తెలియదు. పీర్లు పండగ వచ్చిందంటే డబ్బులు చప్పులతో పీర్లని ఊరేగింపుగా తిప్పుతుంటే మతాలకు అతీతంగా అందరూ పీర్లని మొక్కుతారు. ఇంటికి రాగానే ఊదు, బెల్లం, సమర్పిస్తాము చల్లని దీవెనలు ఉండాలని దేవుడా అని బిందెల్లో ఆరబోసి మొక్కుతాం తెలంగాణలో మతాలకు అతీతంగా పండుగ జరుపుకుంటారు. లిమొహరం



పండుగ ఎందుకు జరుపుతారులి కొన్ని ఏళ్ల క్రితం యుద్ధార్థ ఘటనకు ప్రతిరూపం మహనీయులు మహమ్మద్ ప్రవక్త అల్లా హు నుండి దైవాన్ని గ్రహించి దానిని దివ్య ఖురాన్ గా గ్రంథస్థం చేశారు ఇస్లాం ప్రపంచవ్యాప్తంగా ఆయన అడుగుజాడల్లో విస్తరించి ఉంది. ఈ నేపథ్యంలో అప్పటి ఇస్లాం రాజాధిపతి సిద్ధాంతాన్ని ధిక్కరించి ఇస్లాంలో జరిపించడంతో మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ దాని దిక్కరించారు దీంతో కుటుంబ సభ్యులు 72 మంది అంతా యుద్ధ మైదానంలో నిలబడవాల్సి వచ్చింది . ఇహ లోకం కంటే పరవలోకమే మేలని ప్రాణ త్యాగానికైనా ఇస్లాం సిద్ధం మనీ నిలబడ్డారు. ఎట్టి పరిస్థితులలోనూ సిద్ధం త్యాగాలకు వ్యతిరేకంగా మాట్లాడాలని యూజీ బలవంతం చేస్తాడు శాంతి కోసం హుస్సేన్ చేసిన ప్రతి పాదాలను యుజీద్ తోసి పుచ్చి యుద్ధం ప్రకటించడంతో మొహరం నెల ఒకటో రోజున ఇరాక్ లో కర్బాల మైదానంలో యుద్ధం మొదలైంది. ఈ యుద్ధంలో యాజీద్ సైన్యం హుస్సేన్ తో పాటు అతని కుటుంబ సభ్యులను చిత్ర చిత్రహింసలకు గురిచేసి మహిళలు పసిపిల్లలను సైతం హతమార్చింది . మొహరం 10వ రోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో ఇమ్రాన్ హుస్సేన్ శత్రు సైన్యం చుట్టుముట్టింది. ప్రార్థనలో భాగంగా సజ్దా చేస్తున్న సమయంలో తల అంచడంతో వెంటనే శత్రు సైన్యం హుస్సేన్ ను శిరస్సునుఖండించింది. హుస్సేన్తలతో సైన్యం ఊరేగిస్తూ విజయోత్సవం జరుపుకుంటుంది. హజ్రత్ హుస్సేన్ ఆ తెగకు శాపంపెడతారు. ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వద్దని అల్లాహ్ ను ప్రార్థిస్తూ ప్రాణాలు విడుస్తాడు. యుద్ధనంతరం యజిద్ తెగకు చెందిన వారు పశ్చాతాపం చెంది దేవుడా మేమేం తప్పు చేశాము దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మా చేతులతో హతమార్చాం కాబట్టి మమ్మల్ని మన్నించమని గుండెల మీద చేతులతో బాదుకుంటూ బిగ్గరగా ఏడుస్తూ నిప్పులపై నడుస్తారు. అందుకుగాను ఈ పీర్ల పండుగ జరుపుకుంటారు.

# ఐఐటి విద్యార్థిని అభినందించిన ఎన్.సి.యం ఫౌండేషన్



**హాలియా, జూలై 28( మనం న్యూస్ ):** తిరుమలగిరి సాగర్ మండలం నాయకుని తండా గ్రామానికి చెందిన బాల చెందర్ నాయక్ అనే గిరిజన విద్యార్థి నాగార్జునసాగర్ ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించారు. కష్టపడి చదివి ఐ ఐ టి లో కాన్పూర్ లో సీటు సాధించాడు విషయం తెలుసుకున్న ఎన్.సి.యం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు( డి ఈఈ) గారు కష్టపడే విద్యార్థులకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుంటాడని తెలిపారు విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసి, ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో విద్యార్థికి చదువు నేర్పిన టీచర్లు మరియు ఎన్ సి ఎం ఫౌండేషన్ సభ్యులు నల్గొండ అనిల్, కేసాని రాజేష్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పందులు రోడ్లపై తిరగనిస్తే జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



**మోత్కూర్, జూలై 28( మనం న్యూస్ ):** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో పందుల ద్వార వ్యాదులు ప్రభలే అవకాశం ఉందని శుక్రవారం మున్సిపల్ కమిషనర్, పందుల యజమానులతో సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పందులు రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లేనియెడల మున్సిపల్ అధ్వర్యంలో పందులు పట్టించి జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ కార్యక్రమములో పందుల యజమానులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- జిల్లా ప్రధాన కార్యదర్శి జానిమియా



**మాడుగులపల్లి జూలై 28( మనం న్యూస్ ):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జానీ మియా తోపుచర్ల గ్రామం లో శు క్రవారం తెలిపారు అనంతరం మాట్లాడుతూ కలుషిత నీరు ఆహారం తినడం పట్ల కలరా డయేరియా కామెర్లు వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు నీరు నిల్వ ఉండడం వల్ల డెంగ్యూ జన్గున్యా మలేరియా బోదకాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు అదేవిధంగా ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలని , ఈగలు వాలిన పదార్థాలను తీసుకోవద్దని సూచించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి తగు జాగ్రత్తలు సూచించాలని తెలిపారు.

# ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకి బుసిరెడ్డి చేయూత

## బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి

**మాడుగులపల్లి జూలై 28 ( మనం న్యూస్ ) :** మండలంలోని కన్నేకల్, ధర్మాపురం, ?శాంతినగర్, గోపాలపురం, దేవుని గోపాలపురం, మాచనపల్లి, కేశవాపురం, నారాయణపురం, గారకుంట పాలెం గ్రామాలలో 23మంది నిరుపేద కుటుంబాలకు రూ. 5వేలు చొప్పున ఆర్థిక సహాయం చేశారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్ళి మరీ అందజేశారు. ఈ సందర్భంగా లిపాండురంగారెడ్డి లి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు,గిరిజనులకు, వికలాంగులకు, అనాథలకు, వృద్దులకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మునుముందు కూడా పౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, నిడమానూరు మండలం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, మాజీ యంపిపి అంకితి వెంకట రమణ,మండలం మహిళా అధ్యక్షురాలు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ రెడ్డి మారేపల్లి,సర్పంచులు అనితా వెంకన్న గౌడ్, యాదగిరి రెడ్డి, యాదయ్య, జూలకంటి



పద్మా శ్రీనివాస రెడ్డి, వెంకటరెడ్డి,అనితా వెంకన్న, శ్రీనివాస రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, జ్యోతి రామకృష్ణ నాయక్, కొరివేని గూడెం సర్పంచ్ వెంకటరెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి,యంపిటిసి సంతోష్,ఉప సర్పంచ్ లు వెంకటయ్య, శ్రీను మంగమ్మ ,ప్రదీప్ రెడ్డి, మాజీ కోఆపరిటివ్ నాగెండ్ల క్రృష్ణారెడ్డి, నరసింహ రెడ్డి మారేపల్లి,బండా వెంకటరెడ్డి,రామంజిరెడ్డి, గోవిందరెడ్డి,గోపి,శివానంద రెడ్డి,ప్రసాద్, కోటేష్, రమేష్ చారి, లింగస్వామి, శ్రీనాథ్, ముస్తఫా, లక్కిపుడ్ కోర్ట్ భాస్కర్ రెడ్డి,వెంకన్న, మట్టారెడ్డి , జయంత్ రెడ్డి,గంగయ్య, కరీం, భవాని రెస్టారెంట్ సైదాచారి, రామకృష్ణా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు తదితులున్నారు.

# గోపాలమిత్రలకు ఉచిత ఇన్సూరెన్స్



**ఆత్మకూరు(ఎం), జూలై 28 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పశు ఘనాభివృద్ధి సంస్థ (టి ఎస్ ఎల్ డి ఎ)లో విధులు నిర్వహిస్తున్న గోపాల మిత్రలకు అ సంస్థ ఉచితంగా 100000 రూపాయల ఇన్సూరెన్స్ కార్డ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలమిత్రాలు మాట్లాడుతూ మాకు విధి నిర్వహణలో భాగంగా ప్రమాదానికి గురై చాలా మంది గోపాలమిత్రలము ఆర్దికంగా ఇబ్బంది అయ్యాము అన్నారు. ఈ విషయాన్ని సానుకూలంగా స్పందించి ఉచిత ఇన్సూరెన్స్ కార్డ్స్ అందించిన తెలంగాణ రాష్ట్ర పశు ఘణభివృద్ధి సంస్థ చైర్మెన్ సిహెచ్ రాజేశ్వర రావు కి , ఉమ్మడి నల్గొండ జిల్లా డి ఎల్ డి ఏ చైర్మెన్ మోతె పిచ్చి రెడ్డికి మరియు టి ఎస్ ఎల్ డి ఏ సీఈఓ మంజు వాణికి, ఈవో డి ఎల్ డి ఏ పాశం శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మర్రి మహేష్, బండ సాయి మరియు గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# ఆలేటి నర్సింహ కుటుంబానికి 50 కేజీ ల బియ్యాన్ని అందజేసిన పడమటి గుంటి యూత్



**ఆత్మకూర్(ఎం), జూలై 28 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని గౌడ సంఘము నాయకులు ఆలేటి నర్సింహ గౌడ్ తండ్రి ఆలేటి యాదయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం పడమటి గుంటి యూత్ కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము అధ్యక్షులు పంజల నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న గౌడ్, డైరెక్టర్ బూడిద నాగరాజు గౌడ్, గుండెగాని సత్తయ్య గౌడ్, పడమటి గుంటి యూత్ అధ్యక్షులు బూడిద శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లం నవీన్ గౌడ్, ఉపాధ్యక్షులు లోడి నాగరాజుగౌడ్, మల్లం వెంకటేష్ గౌడ్, గుండెగాని కిరణ్ గౌడ్, లోడి రాజు గౌడ్, కార్యదర్శులు గడ్డం హరీష్ గౌడ్, లోడి మధు, గుండెగాని వినయ్ గౌడ్, కోశాధికారులు మల్లం సత్యనారాయణ గౌడ్, బొడిగే హరికృష్ణ గౌడ్ మరియు యూత్ సభ్యులు బూడిద రవి గౌడ్, రంగ శ్రీకాంత్ గౌడ్, బూడిద మహేష్ గౌడ్, కమ్మగాని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ రాజు

**ఆత్మకూర్ (ఎం), జూలై 28 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె శిబిరంలో సమ్మెకు కూర్చోవడం జరిగింది. తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ దయ్యాల రాజు ప్రతినిత్యము గ్రామాల లో ఉండే గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు 23 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ఈ తెలంగాణ ప్రభుత్వానికి కనిపించకపోవడం బాధాకరం అని, గ్రామాలను అను నిత్యం ప్రజల్లో ఉండి పరిశుభ్రం చేయడం వల్లనే నేడు తెలంగాణ ప్రభుత్వానికి జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చి అనేక అవార్డులు రావడం జరిగిందని, మీరు ఎలాంటి పరిస్థితిలో కూడా అధైర్య పడకుండా ఈసమ్మెను ఉధృతంచేసి మీ సమస్యలు సాధించుకునే%శీ%త వరకు వాన వచ్చిన, గాలి వచ్చిన అధైర్య పడకుండా ముందుకు సాగాలని వారు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సమ్మెకు మద్దతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి గ్రామం నుండి నిత్యము సమ్మె శిబిరానికి వస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి వాహన చార్జీలకు, వారి అవసరాల కొరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని తెలియజేయడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల ఇంత ప్రేమ చూపించిన సర్పంచ్ కుటుంబం ఎల్లప్పుడూ సంతోషంగా ఆయురారోగ్యంతో ఉండాలని గ్రామపంచాయతీ ఆత్మకూరు మండల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది మండలాధ్యక్షులు కూరెళ్ల కిష్టయ్య, కార్యదర్శి ఇంద్రపల్లి జ్ఞానేశ్వర్, కోశాధికారి రేగటి శ్రీను, గౌరవాధ్యక్షులు నోములస్వామి, పంది స్వామి, భూశిపాకభాను, బోడ రామనరసయ్య, మందుల ఉప్పలమ్మ, మోత్కూరు పద్మ, యాదమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.



# కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్



**నకిరేకల్, జూల్కె 28,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్.ఈ కార్యక్రమంలో పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల శేఖర్, తటిపాముల కృష్ణయ్య, కళ్లెపల్లి రాములు,కళ్ళేపల్లి రవి,మాచర్ల విజయ్, పాలడుగు లెనిన్,పెరుమాళ్ళ నరేష్,మాచర్ల ఉపేందర్, కళ్ళేపల్లి యాదగిరి,కళ్ళేపల్లి వెంకన్న,కందుకూరి తేజ,చింత ప్రశాంత్,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిపోయిన ఇళ్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్




**మోత్కూర్ :** మోత్కూరు పురపాలక సంఘ పరిధిలోని 1వ వార్డులో వర్షాలకు కూలిపోయిన ఇళ్ళను శుక్రవారం మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్. పరిశీలించారు ఈ సందర్భముగా మున్సిపల్ కమీషనర్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, 1వ వార్డులో కూలిపోయిన ఇళ్ళను పరిశీలిం చారు. ఈ సందర్భముగా మున్సిపల్ కమీషనర్ గారు మాట ్లాడుతూ శిధి లావస్థలో ఉన్న ఇళ్ళ లో ప్రజలు నివాసం ఉండవద్దని సురక్షిత ప్రాం తాలలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, మోహన్ పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కొండేటి మల్లయ్య

**నకిరేకల్, జూల్కె 28,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో 'ఇషా' కంటి ఆసు పత్రి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయి ంచిన చేయించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య.ఈ శిబిరంలో గ్రామానికి చెందిన వృద్ధులు, కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు.ఈ కార్యక్ర ^మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మల్లన్న టీం మెంబర్లు పాల్గొని,వృద్ధులకు సహాయ ,సహాక ారాలు అందించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ లలిత్ కుమార్ రెడ్డి, సిబ్బంది కిరణ్,సాయి,నవీన్, మల్లన్న విద్యార్థి నాయకుడు జిల్లా సంపత్,జిల్లా ఉమేష్, ఆలకుంట్ల రాజు,ఆలకుంట్ల వెంకన్న,మాది సోమయ్య, జిల్లా ఎల్లమ్మ,బుడిగ నందిని, కొత్తపల్లి ఎల్లమ్మ,చంద్ర లచ్చమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతికగా జరుపుకునే పండుగ మొహరం

**– హసేన్, హుస్సేన్ లను స్మరిస్తూ జరుపుకునే పండుగ**
**– కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ**
**– గ్రామాల్లో మొదలైన పీర్ల పండుగ సందడి**




**మాడుగులపల్లి జూలై 28 ( మనం న్యూస్ ) :** ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ) ఒకటి. ఈ పవిత్రమైన పండుగను తెలుగు రాష్ట్రాల్లో పది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలను వివరిస్తారు. మొహర్రం మాసంలో పదో రోజున పీర్ల దేవుళ్లను ఊరేగిస్తారు. అంతకుముందు రాత్రి అగ్ని గుండంలో దూకడం, అగ్గిలో నడవటం వంటివి చేస్తారు. హజరత్ ఇమాం హుసేన్ ను స్మరించుకుంటూ పంజా(పీర్ల దేవుళ్ల ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో సంవత్సరంలో జూలై మాసంలో 29వ తేదీన శనివారం రోజున మొహరం వేడుకలను జరుపుకోనున్నారు. కొన్ని ప్రాంతాల్లో కొందరు ముస్లింలు తమ రక్తంతో శోక తప్త హృదయాలతో తమ వీరులను స్మరించుకుంటారు. మహ్మద్ ప్రవక్త అధర్మాన్ని, అన్యాయాన్ని వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇస్లామిక్ న్యూ ఇయర్ గురించి కొన్ని ఇంట్రస్టింగ్ విషయాలను తెలుసుకుందాం… లిమొహరం పండుగ అంటేలి ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకి ప్రతిగగా ఆకృతి కలిగిన రూపాలని తయారు చేసి వాటిని అలంకరించి ఊరేగించి పూజించే వాటిని పీర్లు మొహరం అని పిలుస్తారు. మొహరం పండుగ అంటే గ్రామీణ ప్రాంతాలలో చాలామందికి తెలియదు. పీర్లు పండగ వచ్చిందంటే డబ్బులు చప్పులతో పీర్లని ఊరేగింపుగా తిప్పుతుంటే మతాలకు అతీతంగా అందరూ పీర్లని మొక్కుతారు. ఇంటికి రాగానే ఊదు, బెల్లం, సమర్పిస్తాము చల్లని దీవెనలు ఉండాలని దేవుడా అని బిందెల్లో ఆరబోసి మొక్కుతాం తెలంగాణలో మతాలకు అతీతంగా పండుగ జరుపుకుంటారు. లిమొహరం పండుగ ఎందుకు జరుపుతారులి కొన్ని ఏళ్ల క్రితం యుద్ధార్థ ఘటనకు ప్రతిరూపం మహనీయులు మహమ్మద్ ప్రవక్త అల్లాహు నుండి దైవాన్ని గ్రహించి దానిని దివ్య ఖురాన్ గా గ్రంథస్థం చేశారు ఇస్లాం ప్రపంచవ్యాప్తంగా ఆయన అడుగుజాడల్లో విస్తరించి ఉంది. ఈ నేపథ్యంలో అప్పటి ఇస్లాం రాజాధిపతి సిద్ధాంతాన్ని ధిక్కరించి ఇస్లాంలో జరిపించడంతో మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ దాని దిక్కరించారు దీంతో కుటుంబ సభ్యులు 72 మంది అంతా యుద్ధ మైదానంలో నిలబడవాల్సి వచ్చింది . ఇహ లోకం కంటే పరవలోకమే మేలని ప్రాణ త్యాగానికైనా ఇస్లాం సిద్ధం మనీ నిలబడ్డారు. ఎట్టి పరిస్థితులలోనూ సిద్ధం త్యాగాలకు వ్యతిరేకంగా మాట్లాడాలని యూజీ బలవంతం చేస్తాడు శాంతి కోసం హుస్సేన్ చేసిన ప్రతి పాదాలను యుజీద్ తోసి పుచ్చి యుద్ధం ప్రకటించడంతో మొహరం నెల ఒకటో రోజున ఇరాక్ లో కర్బాల మైదానంలో యుద్ధం మొదలైంది. ఈ యుద్ధంలో యాజీద్ సైన్యం హుస్సేన్ తో పాటు అతని కుటుంబ సభ్యులను చిత్ర చిత్రహింసలకు గురిచేసి మహిళలు పసిపిల్లలను సైతం హతమార్చింది . మొహరం 10వ రోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో ఇమ్రాన్ హుస్సేన్ శత్రు సైన్యం చుట్టుముట్టింది. ప్రార్థనలో భాగంగా సజ్దా చేస్తున్న సమయంలో తల అంచడంతో వెంటనే శత్రు సైన్యం హుస్సేన్ ను శిరస్సునుఖండించింది. హుస్సేన్తలతో సైన్యం ఊరేగిస్తూ విజయోత్సవం జరుపుకుంటుంది. హజ్రత్ హుస్సేన్ ఆ తెగకు శాపంపెడతారు. ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వద్దని అల్లాహ్ ను ప్రార్థిస్తూ ప్రాణాలు విడుస్తాడు. యుద్దనంతరం యజిద్ తెగకు చెందిన వారు పశ్చాతాపం చెంది దేవుడా మేమేం తప్పు చేశాము దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మా చేతులతో హతమార్చాం కాబట్టి మమ్మల్ని మన్నించమని గుండెల మీద చేతులతో బాదుకుంటూ బిగ్గరగా ఏడుస్తూ నిప్పులపై నడుస్తారు. అందుకుగాను ఈ పీర్ల పండుగ జరుపుకుంటారు.

# టార్పాలిన్లను సద్వినియోగం చేసుకోవాలి

**-రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి**



**మోత్కూర్, జూలై 28 ( మనం న్యూస్ ):** రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన జల్ది వెంకటమ్మ ,పెండ్యాల కనకమ్మ, నిమ్మల బిక్షం ,బుర్ర శోభన్ బాబు ,మరాటి స్వామి ,పోచం లింగయ్య, ఫాతిమా, సావిత్రి, అండాలు, పొడిచేడుకు గ్రామానికి చెందిన గోగుల శివయ్య ,గుండెపురి నరసయ్య ,జాలబోయిన శంకర్ లకు టార్పాలిన్ లు అందజేశారు. ఎడతెరిపిలేని వర్షాలకు ఇండ్లు కూలడంతో అందించిన టార్పాలిన్లను సద్విని చేసుకోవాలని రెడ్ క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి అన్నారు . నిరుపేద కుటుంబానికి చెందిన ఫాతిమా కు 50 కేజీల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ జిల్లా డైరెక్టర్లు ఎస్ ఎన్ చారి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాగితాల నర్సిరెడ్డి, కార్యదర్శి మెట్టు మంగేష్, ముప్ప వెంక ట్ రెడ్డి, బుస్స రవి, బద్దం నాగార్జున్ రెడ్డి, యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు బీసు మచ్చ గిరి, ఎండి రఫీ, బుర్ర రమేష్ ,పాండు తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో దొంగల బీభత్సవం…

**– మూడు ఇండ్లలో దోపిడి… బంగారం, నగదు అపహరణ…**



**భువనగిరి, జూలై 28 (మనం న్యూస్):** భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో నిన్న అర్ధరాత్రి ఎస్సీ కాలనీలో పొట్ట పుష్ప, భూషపాక సావిత్రి, పల్లరా ఆరాధనల మూడు ఇండ్లలో దొంగలు పడి బంగారం, పట్టగొలుసులు, గ్యాస్ సిలిండర్ మరియు 3 లక్షల రూపాయల నగదును అపహరణ చేయడం జరిగింది. మూడు ఇండ్లకు సంబంధించిన కుటుంబ సభ్యులు ఊర్లకు వెళ్లడంతో ఇండ్లకు ఉన్న తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులను దుస్తువులను చిందర వందరా చేసి ఇంట్లో బీభత్సం సృష్టించడం జరిగింది. వెంటనే స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగానే సంఘటన స్థలానికి పట్టణ సిఐ సుధీర్ కృష్ణ చేరుకొని వెంటనే దర్యాప్తు మొదలు పెట్టడం జరిగింది. త్వరలోనే నేరస్తులను పట్టుకుంటామని అపహరణ గురైన బంగారాన్ని నగదును రికవరీ చేస్తామని బాధితులకు భరోసా కల్పించడం జరిగింది.